## వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ (రూల్ 296-297)

వన్య ప్రాణులు, పర్యావరణ పరిరక్షణ పట్ల పన్నెండవ శాసనసభ సభ్యులు వ్యక్తం చేసిన అభిలాష, ఆసక్తులకు అనుగుణంగా ఈ కమిటీ ఏర్పడింది. పన్నెండవ శాసనసభ మూడవ సమావేశంలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన సభ్యులు వన్యప్రాణుల సంరక్షణకు, పర్యావరణ పరిరక్షణకు శాశ్వత ప్రాతిపదికన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ అంశాలకు వున్న ప్రాధాన్యత ద ృష్ట్యా సభాపతి అధ్యక్షతన ఈ కమిటీని ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. శాసనసభ ఏకాభిప్రాయానికి అనుగుణంగా 2006, జనవరి 9వ తేదీన వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.

### కమిటీ ఏర్పాటు : (రూల్ 296)

ఈ కమిటీలో పన్నెండుమంది సభ్యులు వుంటారు. శాసనసభ నుండి తొమ్మిది మంది సభ్యులను సభాపతి నామనిర్దేశం చేస్తారు. శాసన పరిషత్తు సభ్యుల నుండి ముగ్గురు సభ్యులను శాసనపరిషత్తు అధ్యక్షులు నామనిర్దేశం చేస్తారు. మంత్రి కమిటీ సభ్యునిగా ఉండరాదు. మంత్రిగా వున్న వ్యక్తిని కమిటీ సభ్యునిగా నామనిర్దేశం చేయకూడదు. కమిటీ సభ్యుడుగా వున్న వ్యక్తి మంత్రిగా నియమితుడైనట్లయితే మంత్రిగా నియమితమైన తేదీ నుండి ఆ వ్యక్తి కమిటీ సభ్యత్వాన్ని కోల్పోతారు.



### కమిటీ విధులు : (రూల్ 297)

వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పరిశీలించడం, ఆయా అంశాలలో సాధించిన పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన సలహాలు ఇవ్వడం.

19

## ఆంధ్రప్రదేశ్
## శాసన సభ కార్య విధానం
## సంపుటి

# వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.